## యజమాని ఇంట్లోనే చోరీ

### ఇద్దరి అరెస్టు.. రూ.5 లక్షల సొత్తు స్వాధీనం

బేగంపేట్, మే 21: యజమాని ఇంట్లో లేని సమయంలో పని మనిషులే దొంగ తనానికి పాల్పడి.. దేశసరిహద్దులు దాటి పోయారు. ఈ కేసును చాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు ఆ ముఠాలోని ఇద్దరిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఐదు లక్షల విలువజేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు తరలించారు. రాంగోపాల్‌పేట ఇన్‌స్పెక్టర్ నర్సింగ్‌రావు కథనం ప్రకారం.. సికింద్రాబాద్ పీజీ రోడ్డులో నివసించే నగల వ్యాపారి జైన్ ఇంట్లో నేపాలికి చెందిన రాజ్ ఖడ్కా (32) కొంతకాలం పని చేసి మానేశాడు. ఇక్కడ రాజ్‌ఖడ్కా పని చేస్తున్న సమయంలో అతడికి ఫుట్‌పాత్‌పై హోటల్ నిర్వహిస్తున్న మిలాన్(28), వికాస్‌షా(29)తో పరిచయం ఏర్పడింది. ముగ్గురు స్నేహితులయ్యారు. దొంగతనాలు చేసి పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించుకొని దేశ సరిహద్దులు దాటి పోవాలని పథకం వేశారు. ఇందుకు పలు వీడియోలను చూసి పథకం రచించుకున్నారు. ఇదిలా ఉండగా.. రాజ్ ఖడ్కా ద్వారా నగల వ్యాపారి ఇంట్లో పనిచేసే శారదతో మిలాన్, వికాస్ పరిచయం పెంచుకున్నారు. శారద ద్వారా వీరికి తెలిసిన సుష్మితను ఆ ఇంట్లో పని మనిషిగా చేర్పించారు. వీరితో పాటు మిలాన్, అతడి భార్య భావన కూడా నగల వ్యాపారి ఇంట్లో పని మనిషులుగా చేరారు. ఈ క్రమంలో రాజ్‌ఖడ్కా ద్వారా తొలుత వచ్చిన సుష్మితను నల్లకుంటలోని ఓ గదిలో అద్దెకు ఉంచారు. అయితే, గత నెల 30వ తేదీన వ్యాపారి కుటుంబంతో కలిసి ముంబైకి వెళ్లారు. ఈ సమయాన్ని అవకాశంగా తీసుకున్న నిందితులు ఇంట్లో ఉన్న రూ.30లక్షల విలువజేసే బంగారు ఆభరణాలు కాజేసి.. వీరంతా నేపాల్‌కు పారిపోయారు. నగల వ్యాపారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ముఠాలోని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## మానసిక స్థితి సరిగాలేని..
## రౌడీషీటర్‌పై కేసు నమోదు

బంజారాహిల్స్, మే 21: మానసిక స్థితి సరిగాలేకపోవడంతో తరచూ న్యూసెన్స్‌కు పాల్పడుతున్న రౌడీషీటర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి, ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. యూసుఫ్‌గూడ ఎల్ఎన్‌నగర్‌కు చెందిన అద్దునూరి లక్ష్మణ్(48) రౌడీషీటర్. గతంలో ఓ హత్య కేసులో జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చాడు. కాగా, గత కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో అతడు న్యూసెన్స్‌కు పాల్పడుతున్నాడు.

ఇటీవల అతడి ఆరోగ్యం కూడా మరింతగా విషమించింది. దీంతో జనంపైకి రాళ్లు విసురుతున్నాడు. దీంతో లక్ష్మణ్ కుమార్తె భవానీ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. అతడిపై సెక్షన్ 101 మెంటల్ హెల్త్‌కేర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. చికిత్స నిమిత్తం ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయానికి తరలించారు.

## మరణిస్తూ.. జీవించింది..


సుజాత (ఫైల్)

ఖైరతాబాద్, మే 21: ఆమె మరణించినా.. అవయవదానంతో జీవించింది. నల్గొండ జిల్లా ఆలేరు మండలం బహదూర్‌పేటకు చెందిన జంపాల సుజాత (35) గృహిణి. ఆమె భర్త జంపాల దశరథ్ వ్యవసాయం చేస్తుండగా, సునీల్, మానస సంతానం. ఈ నెల 18న సుజాత తన ఇంట్లో అపస్మారక స్థితిలో పడిపోయింది. కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ దవాఖానలో చేర్పించారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మేడిపల్లిలోని శ్రీకర హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు మంగళవారం బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా, కుటుంబ సభ్యులు అంగీకరించారు. ఆమె శరీరం నుంచి కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కండ్లను సేకరించారు.

## ఇంట్లో ఘర్షణ.. భార్య మృతి



ఉప్పల్, మే 21: భార్యాభర్తల మధ్య ఘర్షణ.. భార్య మృతికి దారి తీసింది. ఈ ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రమేశ్, కమల దంపతులు. వీరు ఉప్పల్ బ్యాంక్‌కాలనీలో ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు తాతయ్య ఇంటికి వెళ్లారు. రమేశ్(35), కమల(30) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. భార్యాభర్తల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. రమేశ్‌ను వివాహేతర సంబంధంపై కమల ప్రశ్నించింది. దీనితో ఆగ్రహం చెందిన రమేశ్ భార్యను నెట్టడంతో కిందపడిపోయింది. కోపంతో భార్య గొంతుపై కాలుతో తొక్కడంతో కమల మృతి చెందింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన న్యాయ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### సిబ్బందికి ల్యాప్‌టాప్స్ అందజేసిన రాచకొండ సీపీ


పోలీసు అధికారులు, సిబ్బందికి కొత్త ట్యాబ్స్, ల్యాప్‌టాప్స్ అందజేసిన సీపీ తరుణ్ జోషి

సిటీబ్యూరో, మే 21 (నమస్తే తెలంగాణ): నూతన న్యాయ చట్టాలపై పోలీసులు అవగాహన పెంచుకోవాలని రాచకొండ సీపీ తరుణ్ జోషి పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంతోనే ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించగలమని సిబ్బందికి సూచించారు. పలువురు స్టేషన్ హౌజ్ అధికారులు, బ్లూకోల్ట్స్, పెట్రో మొబైల్ సిబ్బందికి మంగళవారం సీపీ కొత్త ట్యాబ్‌లు, ల్యాప్‌టాప్స్, డెస్క్‌టాప్ కంప్యూటర్లను అందజేశారు. రూ.1.33 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసిన 170 ట్యాబ్లెట్స్, 18 ల్యాప్‌టాప్స్, 80 డెస్క్‌టాప్ కంప్యూటర్లను ఆయా పోలీస్‌స్టేషన్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలు నిర్వహించడంలో సమర్థవంతంగా పనిచేసిన అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. పోలీస్ శాఖలోకి వస్తున్న కానిస్టేబుళ్లలో అధిక శాతం సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉంటూ విద్యావంతులు కావడం మంచి పరిణామమన్నారు. జూలై 1వ తేదీ నుంచి భారత ప్రభుత్వ నూతన నేర న్యాయ చట్టాలు- 2023 అమలులోకి రానున్నాయన్నారు. ఈ తరుణంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం .. చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ పుస్తకాలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు ఇందిర, అరవింద్ బాబు, చంద్రమోహన్, అదనపు డీసీపీలు నంద్యాల నర్సింహారెడ్డి, ఏసీపీ ఐటీ సెల్ సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీదైన బైకులు.. సెల్‌ఫోన్ల స్నాచింగ్‌లు

### నిందితులను అరెస్టు చేసిన పోలీసులు


సెల్‌ఫోన్, బైకు దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

ఖైరతాబాద్, మే 21 : ఖరీదైన బైకులు పార్కింగ్ చేసి కనిపిస్తే చాలు కొట్టేస్తారు. ఏమరుపాటులో ఉంటే చాలు సెల్‌ఫోన్లు తస్కరిస్తారు. గత కొంతకాలంగా పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్న ఆ దొంగలను ఎట్టకేలకు పోలీసులు పట్టుకున్నారు. ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ కథనం ప్రకారం.. జియాగూడ కుల్సుంపురలోని వాల్మీకినగర్‌కు చెందిన గోపి అఖిల్ అలియాస్ చిన్నూ (19), న్యూగంగానగర్‌కు చెందిన ఉప్పలపల్లి చరణ్ (25), ఓల్డ్ సబ్జిమండి ఉప్పర్‌బస్తీకి చెందిన పవార్ నితిన్ రావు (19) స్నేహితులు. తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో దొంగల ముఠాగా మారారు. ఖైరతాబాద్, రాజేంద్రనగర్, రాంగోపాల్‌పేట, గచ్చిబౌలి, గుడిమల్కాపూర్, కూకట్‌పల్లి, రాయదుర్గం పోలీస్‌స్టేషన్ల పరిధిలో సెల్‌ఫోన్ల స్నాచింగ్‌తో పాటు ఖరీదైన బైకులను దొంగతనం చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు నిఘాను పెంచారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ప్రత్యేక బృందాలను నియమించారు. ఏసీపీ సంజయ్‌కుమార్ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజశేఖర్, డీఐ రామలింగారెడ్డి, ఎస్సై ఎ.మధుసూదన్‌తో కలిసి ప్రత్యేక బృందాలు మంగళవారం ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ వద్ద నిందితులను అరెస్టు చేశాయి. వారి వద్ద నుంచి ఒక కేటీఎం బైకు, నాలుగు హోండా యాక్టివా వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

### ట్రేడింగ్‌లో వెయ్యి శాతం లాభాలంటూ..
## ₹33.26 లక్షలు కొట్టేసిన సైబర్‌నేరగాళ్లు

సిటీబ్యూరో, మే 21(నమస్తే తెలంగాణ): స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెడితే వెయ్యి శాతం లాభాలు ఎలా వస్తాయనే అంశంపై గైడెన్స్ ఇస్తామంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఒక ప్రకటనను చూసిన ఓ ప్రైవేట్ ఉద్యోగి రూ.33.2 లక్షలు పోగొట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చూశాడు. అందులో సైబర్‌నేరగాళ్లకు సంబంధించిన వ్యాన్‌గార్డ్ గ్రూప్‌ను చూసిన బాధితుడిని ఇన్వెస్ట్‌మెంట్ క్లబ్ గ్రూప్‌లో సభ్యుడిగా చేర్పించారు. ఆ తరువాత app.ypsooe.com యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఆ యాప్‌లో మొదటి తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టించి.. 7 శాతం నుంచి 20 శాతం వరకు లాభాలు వచ్చే విధంగా చేశారు. ఆ తరువాత 30 నుంచి 50 శాతం లాభాలు వస్తాయంటూ సూచించారు. ఇలా లాభాలు ఎక్కువగా వస్తుండటంతో వేల నుంచి రూ.10 లక్షలు, రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెరిగింది. పెట్టుబడి పెరుగుతుండటంతో యాప్‌లో నుంచి డబ్బులు విత్ డ్రా చేసుకునే వెసులుబాటును నేరగాళ్లు బ్లాక్ చేశారు. అందులో కనిపించే డబ్బుతో రకరకాల షేర్లు కొనేందుకు అవకాశమిస్తూ వచ్చారు. ఈ విధంగా.. రూ.54 లక్షల విలువైన కొత్త షేర్స్ ఐపీఓ అలాట్ అవుతుందని చెప్పి.. పెట్టుబడి పెట్టాలని సూచించారు. రూ.30లక్షలు బ్యాంకులో ఉన్నాయని, అంత మొత్తంలో షేర్స్ అలాట్ చేయమని బాధితుడు సూచించాడు. అయితే, షేర్స్ అలాట్‌మెంట్ ఆటోమెటిక్‌గా జరుగుతుందని, రూ.54 లక్షలు తప్పనిసరిగా పెట్టాల్సిందేనని సూచించారు. దీంతో బాధితుడు రూ.24 లక్షలు పెట్టుబడిగా పెట్టాడు. ఆ తర్వాత రూ.98 లక్షల లాభాలొచ్చాయని, కొత్తగా రూ.4 కోట్ల షేర్స్ అలాట్ అయ్యాయని, మీరు డబ్బు డిపాజిట్ చేస్తే షేర్స్ మీకు వస్తాయంటూ నమ్మించారు. మొదలు పెట్టుబడిగా పెట్టిన వాటిలో లాభాలు విత్ డ్రా చేసుకుంటామని, తరువాత వీటికి పెట్టుబడి పెడుతామంటూ బాధితులు సూచించారు. మరోసారి రూ.24 లక్షలు పెట్టుబడి పెడితేనే షేర్స్ అలాట్ అవుతాయని, లేదంటే అలాట్ కావని సూచించారు. చివరకు బాధితుడు ఇదంతా మోసమని గుర్తించాడు. నేరగాళ్లు సూచించినట్టుగా పెట్టుబడిపెట్టి రూ.33.26 లక్షలు మోసపోయానంటూ బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## నన్ను మోసం చేశారు..

### భార్య, అత్తామామలపై యువకుడి ఫిర్యాదు
### కోటిన్నర విలువైన ఆభరణాలు తీసుకెళ్లారంటూ ఆరోపణలు
### కోర్టు ఆదేశాలతో కేసు నమోదు

బంజారాహిల్స్, మే 21: వరకట్నం తీసుకోకుండా పెండ్లి చేసుకుంటే తనను, తన కుటుంబ సభ్యులను మోసం చేయడంతో పాటు సుమారు కోటిన్నర విలువైన ఆభరణాలను తీసుకుని వెళ్లిపోయిన భార్యతో పాటు ఆమె కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలంటూ భర్త ఇచ్చిన ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నం. 70లోని దేవరకొండనగర్ సమీపంలోని లక్ష్మి వ్యాలీ విల్లాలో నివాసముంటున్న రామకృష్ణ పటేల్‌కు అహ్మదాబాద్‌కు చెందిన వైష్ణవి పటేల్‌తో మూడున్నరేండ్ల కిందట వివాహం జరిగింది. వరకట్నంతో పాటు ఇతర వృథా ఖర్చులు చేయడం తమకు ఇష్టం ఉండదని రామకృష్ణ పటేల్ కుటుంబ సభ్యులు ముందుగానే చెప్పడంతో అంగీకరించిన వైష్ణవి పటేల్, ఆమె తండ్రి దర్శన్ బల్‌దేవ్ పటేల్ పెళ్లి సమయంలో వరుడికి కేవలం ఉంగరంతో పాటు గడియారం మాత్రమే ఇచ్చారు. పెళ్లయిన కొన్ని వారాల తర్వాత కాపురానికి వచ్చిన వైష్ణవి పటేల్ ఖరీదైన బట్టలు, ఆభరణాలు, కారు కావాలంటూ కోరడం ప్రారంభించింది. దీంతో ఆమె కోరినవన్నీ కొనిపెట్టారు. కొన్నాళ్ల తర్వాత భార్యాభర్తల మధ్య విభేదాలు రావడంతో అతడికి చెప్పకుండానే పుట్టింటికి వెళ్లి రావడం.. ఇదేంటని అడిగితే నా ఇష్టమని చెప్పడం మొదలైంది. ఈ క్రమంలో వేరు కాపురం పెడితే పరిస్థితులు చక్కబడుతాయంటూ వైష్ణవి పటేల్ కుటుంబ సభ్యులు పట్టుబట్టడంతో రామకృష్ణ కుటుంబ సభ్యులు అంగీకరించి, వేరే ఫ్లాట్ అద్దెకు తీసుకున్నారు. భార్యాభర్తల పేరుతో జూబ్లీహిల్స్‌లోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో లాకర్ ఉండగా.. ఆ లాకర్‌లో ఆమె ఆభరణాలు పెట్టారు. అయితే, నెలలు గడిచినా పరిస్థితిలో మార్పురాకపోవడంతో పాటు గొడవలు తీవ్రమయ్యాయి. 2022 నవంబర్‌లో తన లగేజీతో పాటు బ్యాంకు లాకర్‌లో పెట్టిన సుమారు కోటిన్నర విలువైన ఆభరణాలు తీసుకుని వైష్ణవి పుట్టింటికి వెళ్లిపోయింది. నెలరోజుల తర్వాత బ్యాంకుకు వెళ్లిన రామకృష్ణ పటేల్ అక్కడి రికార్డులను పరిశీలించగా.. రెండుసార్లు వైష్ణవి పటేల్ లాకర్‌ను ఓపెన్ చేసిందని తేలింది. ఇదిలా ఉండగా, ఇటీవల తనపై కేసులు పెట్టడంతో పాటు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, తనకు న్యాయం చేయాలని రామకృష్ణ పటేల్ కోర్టును ఆశ్రయించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని న్యాయస్థానం జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించింది. దీంతో, జూబ్లీహిల్స్ పోలీసులు వైష్ణవి పటేల్, ఆమె తండ్రి దర్శన్‌బల్‌దేవ్ పటేల్, తల్లి నీలం బెన్ పటేల్‌పై ఐపీసీ 379, 394, 420 రెడ్‌విత్ 120(బి). 156(3) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.


రాజమౌళి


ఉదయ్‌కుమార్

## బస్తీల్లో నకిలీ డాక్టర్ల ఆటకట్టు

### ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

జూబ్లీహిల్స్, మే 21: బస్తీల్లో దవాఖానలు పెట్టి.. అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శంకర్ దాదా ఎంబీబీఎస్‌లను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇటీవల మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ అధికారులు జరిపిన ఆకస్మిక దాడుల్లో పలువురు నకిలీ వైద్యుల గుట్టురట్టయింది. ప్రభుత్వ అనుమతులు లేకుండా బోరబండలో ప్రైవేట్ క్లినిక్‌లు నడుపుతున్న నకిలీ వైద్యులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్‌ఆర్‌ఆర్ పురంలోని సైట్-3లో ఎంబీబీఎస్ సర్టిఫికెట్ లేకుండానే వెంకటేశ్వర క్లినిక్, ఏ యూ హెల్త్‌కేర్ పేర్లతో వైద్యులుగా చలామణి అవుతున్న రాజమౌళి, ఉదయ్‌కుమార్‌పై బోరబండ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. నగరంలో ఎక్కువగా బస్తీలు ఉన్న బోరబండ, రహ్మత్‌నగర్ తదితర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని నకిలీ వైద్యులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నారు. నకిలీ వైద్యులను కటకటాల వెనక్కు పంపడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా క్లినిక్‌లు నడుపుతున్న రాజమౌళి, ఉదయ్‌కుమార్‌ను విచారించి, పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మంగళవారం బోరబండ ఎస్సై నాగుల్ మీరా తెలిపారు.

## బంజారాహిల్స్‌లో ఫోన్ స్నాచింగ్

బంజారాహిల్స్, మే 21: నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి దుండగులు సెల్‌ఫోన్ లాక్కుని పారిపోయారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.7లో నివాసముంటున్న అటోజో సేన్‌గుప్తా హయత్ ప్లేస్ హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత డ్యూటీ ముగించుకొని ఇంటికి నడుచుకుంటూ.. ఫోన్ మాట్లాడుతూ వెళ్తున్నాడు. మెరిడియన్ స్కూల్ సమీపంలోకి రాగానే వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు అతడి చేతిలోని సెల్‌ఫోన్‌ను లాక్కుని పారిపోయారు. బాధితుడు మంగళవారం ఉదయం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## గోల్డ్‌స్కీమ్ పేరుతో 4 కోట్లు వసూళ్లు

సిటీబ్యూరో, మే 21 (నమస్తే తెలంగాణ): తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ పలువురి వద్ద నుంచి రూ. 4 కోట్లు వసూలు చేసిన ముగ్గురు స్నేహితులపై సీసీఎస్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. విశాల్, వినయ్, అఖిల్ స్నేహితులు. తక్కువ ధరకు బంగారం ఇప్పిస్తామంటూ గోల్డ్‌స్కీమ్‌ను తయారు చేశారు. తమ స్కీమ్‌లో రూ. 50 వేలతో చేరితే బంగారం మార్కెట్ రేట్ కంటే 10 శాతం తక్కువకు వస్తుందంటూ మొదట విశాల్ వాళ్ల దగ్గరి బంధువులను నమ్మించి డిపాజిట్లు సేకరించాడు. ఆ తరువాత దీనిని చైన్ సిస్టమ్‌లా మార్చేశారు. మొదటి గోల్డ్‌స్కీమ్‌లో పెట్టుబడి పెట్టిన వారికి.. మీరు పెట్టిన పెట్టుబడితో గోల్డ్ కొన్నాం.. దానిని తిరిగి మార్కెట్లో విక్రయించడంతో కొంత లాభం వచ్చింది.. అంటూ నమ్మిస్తూ కొన్ని డబ్బులు తిరిగి ఇస్తూ కొన్నాళ్లు నమ్మకం కుదుర్చుకున్నారు. నమ్మకంగా ఉన్నారనే ఉద్దేశంతో చాలా మంది వీరి స్కీమ్‌లో చేరారు. డబ్బులు వసూలు చేసి, విలాసవంతమైన జీవితం గడుపుతూ తామంతా బంగారం వ్యాపారంలో లాభాలు ఆర్జిస్తున్నామంటూ బిల్డప్ ఇచ్చారు. ఇలా రూ. 4 కోట్లు వరకు వసూలు చేసి పరారయ్యారు. ఈ మోసంపై రామంతాపూర్‌కు చెందిన బాధితులు సీసీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## కిటికీ గ్రిల్ తొలగించి చోరీ

వనస్థలిపురం, మే 21 : ఇంటి కిటికీ గ్రిల్ తొలగించిన దుండగులు బంగారం, వెండి, నగదు చోరీ చేశారు. వనస్థలిపురం పోలీసుల కథనం ప్రకారం.. సూర్యాపేటకు చెందిన ఉదయభాస్కర్ సాహెబ్‌నగర్ శివారులోని జక్కిడి రామ్‌రెడ్డినగర్ కాలనీలో నివాసముంటున్నాడు. ఈ నెల 18న కుటుంబంతో కలిసి స్వగ్రామానికి వెళ్లి తిరిగి మంగళవారం వచ్చారు. తాళం తీసి చూడగా సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి. కిచెన్ కిటికీ తొలగించి ఉంది. బెడ్‌రూంలోని బీరువా కూడా తెరిచి ఉంది. అందులో ఉన్న 14 తులాల బంగారు నగలు, 15 తులాలు వెండి వస్తువులు, రూ.80 వేల నగదు కనిపించలేదు. దీంతో బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



హైదరాబాద్, ఆట ప్రతినిధి: రాష్ట్ర క్రీడాశాఖ ఆధ్వర్యంలో క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) నిర్వహణలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లు సందడిగా సాగుతున్నాయి. ఈ శిక్షణా శిబిరాలకు విద్యార్థినీ విద్యార్థులు, ఔత్సాహిక ప్లేయర్ల నుంచి అనూహ్య స్పందన వస్తున్నది. ఏడాది పాటు నిత్యం పుస్తకాలతో కుస్తీపడ్డ విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని స్టేడియాల్లో విద్యార్థులు ఆయా క్రీడల్లో తర్ఫీదు పొందుతున్నారు. అనుభవం కలిగిన క్రీడా శిక్షకులు, సౌకర్యాలతో కూడిన స్టేడియాలు, అధికారుల నిరంతర పర్యవేక్షణతో ముందుకు సాగుతున్నాయి.

## ఆరెంజ్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం.. వ్యక్తి మృతి

### న్యాయం చేయాలంటూ ఆస్పత్రి ముందు ఆందోళన
### అందుబాటులో లేని వైద్యులు, యాజమాన్యం


కాసారపు రమేశ్ (ఫైల్)

మన్సూరాబాద్, మే 21: ఎల్బీనగర్‌లోని ఆరెంజ్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వ్యక్తి మృతికి కారకులైన వైద్యులు, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతుడి బంధువులు, కుటుంబసభ్యులు దవాఖాన ముందు ఆందోళనకు దిగారు. మృతుడి కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లాకు చెందిన కాసారపు రమేశ్ (34)కు భార్య అపర్ణ, బాబు, పాప ఉన్నారు. రమేశ్ దేవరకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటెండర్‌గా పని చేస్తున్నాడు. అతడికి కాళ్ల వాపులు, ఛాతిలో నొప్పి రావడంతో చికిత్స నిమిత్తం ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు సమీపంలోని ఆరెంజ్ హాస్పిటల్‌కు సోమవారం మధ్యాహ్నం తీసుకొచ్చారు. రమేశ్‌ను పరిశీలించిన వైద్యులు గుండెకు రక్తం సరఫరా చేసే నాళాలు మూసుకుపోయాయని, వెంటనే స్టంట్ వేయాలని సూచించారు. మంగళవారం స్టంట్‌ను వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. స్టంట్ వేసేందుకు మధ్యాహ్నం 12 గంటలకు ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లిన వైద్యులు సాయంత్రం 4 గంటల వరకు బయటకు తీసుకురాలేదు. కుటుంబసభ్యులు, బంధువులు ఆందోళన చెంది డాక్టర్లపై ఒత్తిడి తీసుకురావడంతో రమేశ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందంటూ మలక్‌పేటలోని యశోద ఆస్పత్రికి తరలించారు. యశోద ఆస్పత్రి వైద్యులు అతడిని పరీక్షించి.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని ఎల్బీనగర్‌లోని ఆరెంజ్ ఆస్పత్రి వద్దకు తీసుకువచ్చిన బంధువులు తమకు న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే రమేశ్ మృతి చెందాడంటూ ఆరోపిస్తూ ఆస్పత్రి ముందు బంధువులు, కుటుంబసభ్యులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. విషయాన్ని తెలుసుకున్న ఎల్బీనగర్ పోలీసులు అక్కడికి చేరుకుని మృతుడి కుటుంబసభ్యులు, బంధువులను సముదాయించి గొడవ సద్దుమణిగేలా చేశారు. ఈ విషయంపై ఆరెంజ్ ఆస్పత్రి వైద్యులు, యాజమాన్యాన్ని వివరణ కోరేందుకు ప్రయత్నించగా.. ఎవరూ అందుబాటులోకి రాలేదు.


మృతదేహంతో ఎల్బీ నగర్‌లోని ఆరెంజ్ ఆస్పత్రి ముందు ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబసభ్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

BUSINESS OFFER
★ఫ్రాంచైజీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు. అగ్రిమెంట్ కలదు. ఆఫీస్ అడ్రస్: నాగోల్ ఎక్స్ రోడ్. 9381721590. NT-339503

PLOT FOR SALE
★6,50,000/- రూ.లకే 242 చ॥గ॥ 2 గుంటల ఫామ్ ల్యాండ్. పండ్లచెట్లు, కూరగాయలు, ఆకుకూరల పెంపకం. 5 సం॥ Maintenance Free. యాదాద్రి టెంపుల్ @ ఆలేరు టౌన్. 9010155585, 9912155585. NT-327644
★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393
★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

రెసిడెన్షియల్ ప్లాట్లు
★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

LAND FOR SALE
★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328341

LAND FOR SALE
★సాగర్ హైవే ఫేసింగ్ వెంచర్‌కు అనుకూలమైన జోన్‌లో 2 ఎకరాలు మరియు 4 ఎకరాలు & 11.5 ఎకరాలు కలవు. సంప్ర: 9701253555. NT-339504

HOUSES AND FLATS
★Independent House for Sale at Banjara Hills, Gated Com. Flat for Sale and Rent at Banjara Hills. 9000755155. NT-327640

WANTED
jobs Apply Now!
★Wanted: Agrochemicals Co. Requires Accountant Tally Operates 4 to 5 years Experience in Autonagar, Vanastalipuram. Contact: 7032612777, surakshabio.mrp@gmail.com NT-333855
★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629
★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339501
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663. NT-327722-All

CHANGE OF NAME
★I, SANGEETHA AULA, H.No. 11-13/660/B/304, Maa Nivasam, Haripuri Colony, Saroornagar, Rangareddy District-500 035. Changed My Name as SANGEETHA LAKKIREDDY, W/o. A.Ravikumar Reddy. NT-340444
★I, RAMARAM GOPALA CHARY, S/o. Ramaram Brahmaiah, R/o. H.No. 3-1-191, 1st Floor, Somasundaram Street, Secunderabad, have Changed My Name from RAMARAO GOPALA CHARY to RAMARAM GOPALA CHARY. NT-Prasad B
★I, KANDE HARI KRISHNA, R/o. G-807, Manjeeradiamond Towers, Gopanapally, Hyderabad, have Changed My Minor Son Name from KANDE SAI SANJEEVA HRUSHIKESA to KANDE HRUSHIKESA. NT-34878

CHANGE OF NAME
★I, K.SRINIVAS REDDY, S/o. K.Matta Reddy, Kunduru Matta Reddy Bazar, Damaracherla, have Changed My Name to KUNDURU SRINIVASA REDDY, S/o. Kunduru Matta Reddy. NT-339512
★I, MOHAMMED ABDUL MATEEN PASHA, S/o. Mohammed Abdul Aziz, R/o. 2-2-664, Pochamma Basthi, Amberpet, Hyderabad, Telangana-500 013. I have Changed My Name as ABDUL MATEEN PASHA to MOHAMMED ABDUL MATEEN PASHA and also Changed My Father Name: ABDUL AZIZ to MOHAMMED ABDUL AZIZ. Please consider My Name and My Father Name in My Passport. NT-328346
★I, BUDDEPU POLAMMA, D/o. Buddepu Mamayya, R/o. H.No. 11-5-234/A2, HP Road, Moosapet, Sanathnagar, Balanagar, Medchal-Malkajgiri-500 018, Telangana, have Changed My Name as BUDDEPU NEELAVENI REDDY. NT-328347

LOST
★I, SUNITA CHOUDHARY, W/o. Udaram Choudhary, R/o. H.No. 1-44, Kongaguda Thanda (V), Farooqnagar (M), R.R. Dist., TS. That I Lost My Original Passport bearing No. W0608029, on 15-05-2024, at Shamshabad area. If any found, please Call: 8121853199. NT-333652
★I, MOHAMMED AHMEDULLA KHAN, S/o. Asadulla Khan Mohammed, R/o. H.No. 11-1-778/8, Chilakalaguda, Secunderabad, Telangana. I Lost My Original Passport No. V3186531 while shifting My house Chilakalaguda Old Amar Talkies, Secunderabad. If any find, please Call: 7799665513. NT-327836

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205